٢٩٦٠ - [ ٢٣ ] ( لم تتم دراسته ) (٨٩٢/٢)

وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "أَيُّمَا رَجُلٍ ظَلَمَ شِبْرًا مِّنَ الْأَرْضِ كَلَّفَهُ اللهُ عَزَّ وَجَلَّ أَنْ يَّحْفِرَهُ حَتَّى يَبْلُغَ آخِرَ سَبْعِ أَرْضِيْنَ ثُمَّ يُطَوَّقُهُ إِلَى يَوْمِ الْقِيَامَةِ حَتَّى يُقْضَى بَيْنَ النَّاسِ". رَوَاهُ أَحْمَدُ.

2960. (23) [2/892-అపరిశోధితం]

య'అలా' బిన్ ఉమయ్యహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ఇతరుల జానెడు భూమినైనా అన్యాయంగా ఆక్రమించుకున్న వ్యక్తిని ఏడు భూముల భారాన్ని తన మెడలో వేసుకో వలసిందిగా అల్లాహ్ (త) ఆదేశించడం జరుగుతుంది. చివరికి ప్రజలమధ్య తీర్పు పూర్తయిపోతుంది." (అ'హ్మద్)

=====

## ١٢- بَابُ الشُّفْعَةِ

## 12. విలీనం అధ్యాయం

షుఫ్'అహ్ అంటేకలపటం, అతకటం అని అర్థం. ఇస్లామీయ పరిభాషలో ఒక భాగస్వామి యొక్క వంతు మరో భాగస్వామి వైపు మార్చడం. భాగస్వామి మరియు షుఫ్'అహ్ ల మధ్య గల ధర్మబద్ధమైన ఏదైనా వస్తువుకు బదులు ఇవ్వటం. ఉదా: ఇద్దరు భాగస్వాముల్లో ఒకరు తన వంతు భూమిని అమ్మ గోరుతాడు. రెండవ భాగస్వామియే కొనడం అనేది ధర్మబద్ధమైన హక్కు. ఇతని అనుమతి లేకుండా ఇత రులు కొనడం ధర్మం కాదు. ఇతరులు ఇచ్చే ధరనే షఫీ ఇచ్చి తనభాగస్వామి భాగాన్ని కొని తన భాగంలో కలుపుకోవాలి. భాగస్వామి తనమరోభాగస్వామి ఉన్నప్పుడు ధర్మ బద్ధంగా అతనికే అమ్మాలి. ఒకవేళ అతను లేకపోతే వేచి ఉండాలి. ఎదురుచూడాలి.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٩٦١ - [ ١ ] ( صحيح ) (٨٩٣/٢)

عَنْ جَابِرٍ قَالَ: قَضَى النَّبِيُّ صلى الله عليه وسلم بِالشُّفْعَةِ فِيْ كُلِّ مَا لَمْ يُقْسِمْ فَإِذَا وَقَعَتِ الْحُدُوْدُ وَصُرِفَتِ الطُّرُقُ فَلَا شُفْعَةَ. رَوَاهُ الْبُخَارِيُّ.

2961. (1) [2/893-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) విభజించబడకుండా ఉన్న ప్రతి వస్తువుపై షుఫ్'అహ్ ను నిర్దేశించారు. విభజన జరిగితే ప్రతి ఒక్కరి దారులు వేరు వేరు. మరి అందులో షుఫ్'అహ్ ఉండదు. (బు'ఖారీ)

٢٩٦٢ - [ ٢ ] ( صحيح ) (٨٩٣/٢)

وَعَنْهُ قَالَ: قَضَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالشُّفْعَةِ فِيْ كُلِّ شِرْكَةٍ لَمْ تُقْسَمْ رَبْعَةٍ أَوْ حَائِطٍ: "لَا يَحِلُّ لَهُ أَنْ يَّبِيْعَ حَتَّى يُؤْذَنَ شَرِيْكَهُ فَإِنْ شَاءَ أَخَذَ وَإِنْ شَاءَ تَرَكَ فَإِذَا بَاعَ وَلَمْ يُؤْذِنْهُ فَهُوَ أَحَقُّ بِهِ". رَوَاهُ مُسْلِمٌ.

2962. (2) [2/893-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) భాగస్వామ్యం గల విభజించబడని ప్రతి వస్తువులో షుఫ్'అహ్ గురించి ఆదేశించారు. అది భూమి అయినా తోట అయినా ఒక భాగ స్వామి మరో భాగస్వామికి తెలియకుండా తన వంతును అమ్మటం తగదు. ఒకవేళ తెలియపరచ కుండా అమ్మివేస్తే భాగస్వామియే అధిక హక్కు గల వాడు.[108] (ముస్లిమ్)

٢٩٦٣ - [ ٣ ] ( صحيح ) (٨٩٣/٢)

وَعَنْ أَبِيْ رَافِعٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْجَارُ أَحَقُّ بِسَقَبِهِ". رَوَاهُ الْبُخَارِيُّ.

2963. (3) [2/893-దృఢం]

అబూ రాఫె (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, మిత్రుడు తన సాన్నిహిత్యం వల్ల అధిక హక్కు దారుడు. (బు'ఖారీ)

٢٩٦٤ - [ ٤ ] ( متفق عليه ) (٨٩٣/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَمْنَعْ جَارٌ جَارَهُ أَنْ يَغْرِزَ خَشْبَةً فِيْ جِدَارِهِ".

2964. (4) [2/893-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "పొరుగు వారు తన పొరుగు వారిని గోడకు మేకులు, లేదా కర్రలు కొట్టకూడదని వారించకూడదు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٩٦٥ - [ ٥ ] ( صحيح ) (٨٩٣/٢)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا اخْتَلَفْتُمْ فِيْ الطَّرِيْقِ جُعِلَ عِرْضُهُ سَبْعَةَ أَذْرُعٍ". رَوَاهُ مُسْلِمٌ.

---

108) వివరణ-2962: షుఫ్'అహ్ రెండు రకాలు. భాగ స్వామ్య షుఫ్'అహ్ అంటే ఒక ఇంటిలో ఇద్దరు భాగ స్వాములు ఉన్నారు. వారిలో ఒకరు తన వంతు అమ్మ గోరితే రెండవ భాగస్వామితప్ప మరెవరూ తీసుకో లేరు. రెండవది మిత్రత్వ షుఫ్'అహ్. అంటే ఒక ఇల్లు అమ్మ బడితే దాన్ని కొనడంలో మిత్రులకు ఎక్కువ హక్కు ఉంది. షాష'యీ (రహ్మ) ప్రకారం భాగ స్వామ్యంలో షుఫ్'అహ్ ఉంది. మిత్రత్వంలో షుఫ్'అహ్ లేదు.

2965. (5) [2/893-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మార్గం విషయంలో అభిప్రాయభేదాలు ఏర్పడితే, మార్గం కొరకు 7 గజాల వెడల్పు భూమిని వదలి వేయండి."[109] (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٩٦٦ - [ ٦ ] ( لم تتم دراسته ) (٨٩٤/٢)

عَنْ سَعِيْدِ بْنِ حُرَيْثٍ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يقول: "مَنْ بَاعَ مِنْكُمْ دَارًا أَوْ عِقَارًا قَمِنٌ. أَنْ لَا يُبَارَكَ لَهُ إِلَّا أَنْ يَجْعَلَهُ فِيْ مِثْلِهِ". رَوَاهُ ابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ .

2966. (6) [2/894-అపరిశోధితం]

సయీద్ బిన్ హురైస్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను ఇలా ప్రవచిస్తూ ఉండగా విన్నాను, "మీలో ఎవరైనా ఇల్లు లేదా భూమి అమ్మితే దాని ధరను అటువంటి భూమిపై ఖర్చు చేయాలి. అంటే మరో భూమి లేదా ఇల్లు కొనుక్కోవాలి. ఒకవేళ మరో భూమి లేదా ఇల్లు కొనకుండా ఉంటే ఆ ధనంలో శుభం ఉండదు. (ఇబ్నె మాజహ్, దారమి)

ఎందుకంటే భూమి లేదా ఇల్లు కొనడంలో వ్యయ పరచక పోతే ఆ డబ్బు ఖర్చయిపోతుంది, అదే అశుభం.

٢٩٦٧ - [ ٧ ] ( لم تتم دراسته ) (٨٩٤/٢)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْجَارُ أَحَقُّ بِشُفْعَتِهِ يُنْتَظَرُ لَهَا وَإِنْ كَانَ غَائِبًا إِذَا كَانَ طَرِيْقُهُمَا وَاحِدًا". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

2967. (7) [2/894-అపరిశోధితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, సహచరుడు షుఫ్'అహ్ విషయంలో అందరికంటే అధిక హక్కు కలిగి ఉంటాడు. ఒకవేళ అతడు లేకపోతే అతని గురించి వేచి ఉండాలి. ఇది ఎప్పుడంటే ఇద్దరి మార్గం ఒకటై ఉంటే. (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూద్, ఇబ్నె మాజహ్, దారమి)

٢٩٦٨ - [ ٨ ] ( لم تتم دراسته ) (٨٩٤/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: «الشَّرِيكُ شَفِيعٌ وَالشُّفْعَةُ فِي كل شَيْءٍ» . رَوَاهُ التِّرْمِذِيّ قَالَ:

2968. (8) [2/894-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "భాగ స్వామికి అమ్మబడే భూమిలో షుఫ్'అహ్ హక్కు ఉంది. స్థిరమైన (స్థల మార్పిడి చేయలేని/కదలని/నిశ్చలమైన) ప్రతి వస్తువులో షుఫ్'అహ్ హక్కు ఉంది." (తిర్మిజి')

٢٩٦٩ - [ ٩ ] ( لم تتم دراسته ) (٨٩٤/٢)

وَقَدْ رُوِيَ عَنِ ابْنِ أَبِي مُلَيْكَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم مُرْسَلًا وَهُوَ أَصَحُّ .

2969. (9) [2/894-అపరిశోధితం]

ఇబ్ను అబీ ములైకహ్ కథనం, (తిర్మిజి')

٢٩٧٠ - [ ١٠ ] ( لم تتم دراسته ) (٨٩٤/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ حُبَيْشٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ قَطَعَ سِدْرَةً صَوَّبَ اللهُ رَأْسَهُ فِيْ النَّارِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَقَالَ: هَذَا الْحَدِيْثُ مُخْتَصَرَ يَعْنِيْ: مَنْ قَطَعَ سِدْرَةً فِيْ فُلَاةٍ يَسْتَظِلُّ بِهَا ابْنُ السَّبِيْلِ وَالْبَهَائِمُ غَشْمًا وَظُلْمًا بِغَيْرِ حَقٍّ يَكُوْنُ لَهُ فِيْهَا صَوَّبَ اللهُ رَأْسَهُ فِيْ النَّارِ.

2970. (10) [2/894-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'హుబైష్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రేగి చెట్టును నరికే వారిని అల్లాహ్ (త) తల క్రిందులుగాచేసి నరకంలో పడవేస్తాడు."[110] (అబూ దావూద్)

ఈ 'హదీసు' సంక్షిప్తంగా ఉందని అబూ దావూద్ పేర్కొన్నారు. దీని అర్థం ఏమిటంటే ఏదైనా మైదానంలో లేక మార్గంలో రేగుచెట్టు ఉండి, బాటసారులు ఇతర జంతువులు దాని నీడపట్టున సేదతీరుతూ ఉంటే అటు వంటి రేగు చెట్టును అనవసరంగా నరికినట్లైతే, అటు వంటి వ్యక్తిని అల్లాహ్ నరకంలో బోర్లా పడవేస్తాడు.

---

109) వివరణ-2965: అంటే మధ్యలో భూమి ఖాళీగా ఉంది. కొందరు అక్కడ ఇల్లు కట్టాలని కోరుతున్నారు. మార్గానికి 7 గజాల వెడల్పు భూమిని వదలివేయాలి. వచ్చేపోయే వారికి ఆటంకం కలగకుండా ఉండటానికి.

110) వివరణ-2970: రేగిచెట్టు అడవిలో, మార్గంలో ఉండి, ప్రయాణీకులు, ఇతర జంతువులు ఆ చెట్టు నీడద్వారా లాభం పొందుతూ ఉంటే, విశ్రాంతి పొందుతూ ఉంటే, అనవసరంగా అధర్మంగా ఎవరైనా ఆ చెట్టును నరికివేస్తే అల్లాహ్ (త) వారిని తలక్రిందులుగా నరకంలో పడ వేస్తాడు. లేదా ఆచెట్టు హరమ్‌లోఉంటే హరమ్‌లోచెట్లను కోయటంనిషిద్ధం. అయితే ఈ హదీసుకు షుఫ్అకు ఎటు వంటి సంబంధం లేదు. వాస్తవం అల్లాహ్(త)కే తెలుసు.

## اَلْفَصْلُ الْأَوَّلُ మొదటి విభాగం

٢٩٧٢ - [ ١ ] ( صحيح ) (٨٩٦/٢)

عَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم دَفَعَ إِلَى يَهُوْدِ خَيْبَرَنَخْلَ خَيْبَرَ وَأَرْضَهَا عَلَى أَنْ يَعْتَمِلُوْهَا مِنْ أَمْوَالِهِمْ وَلِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم شَطْرُثَمَرِهَا. رَوَاهُ مُسْلِمٌ

وَفِيْ رِوَايَةِ الْبُخَارِيِّ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَعْطَى خَيْبَرَ الْيَهُوْدَ أَنْ يَعْمَلُوْهَا وَيَزْرَعُوْهَا وَلَهُمْ شَطْرَ مَا يَخْرُجُ مِنْهَا.

2972. (1) [2/896-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ఖైబర్ ఖర్జూరపు చెట్లను, భూములను యూదులకు ఇచ్చి, వ్యవ సాయం వారు చేయాలని పంటలో సగం యూదులది, సగం ప్రవక్త(స)కు చెందుతుందని షరతు పెట్టారు.[111] (ముస్లిమ్)

బు'ఖారీలో కూడా ఇటువంటి కథనం ఉంది. ప్రవక్త (స) ఖైబర్ ఖర్జూరపు చెట్లను, భూములను యూదులకు ఇచ్చి, వ్యవసాయం వారు చేయాలని పంటలో సగం యూదులది, సగం ప్రవక్త (స)కు చెందు తుందని షరతు పెట్టారు.

٢٩٧٣ - [ ٢ ] ( صحيح ) (٨٩٦/٢)

وَعَنْهُ قَالَ: كُنَّا نُخَابِرُ وَلَا نَرَى بِذَلِكَ بَأْسًا حَتَّى زَعَمَ رَافِعُ ابْنُ خَدِيْجٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم نَهَى عَنْهَا فَتَرَكْنَاهَا مِنْ أَجْلِ ذَلِكَ. رَوَاهُ مُسْلِمٌ .

2973. (2) [2/896-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: మేము ము'ఖా బరత్, ము'జారఅత్ పరస్పరం చేసుకునేవారం.

## اَلْفَصْلُ الثَّالِثُ మూడవ విభాగం

٢٩٧١ - [ ١١ ] ( لم تتم دراسته ) (٨٩٥/٢)

عَنْ عُثْمَانَ بْنِ عَفَّانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: إِذَا وَقَعَتِ الْحُدُوْدُ فِيْ الْأَرْضِ فَلَا شُفْعَةَ فِيْهَا. وَلَا شُفْعَةَ فِيْ بِئْرٍ وَّلَا فَحَلِ النَّخْلِ. رَوَاهُ مَالِكٌ.

2971. (11) [2/895-అపరిశోధితం]

'ఉస్మా'న్ బిన్ 'అఫ్ఫాన్ (ర) కథనం: భాగస్వాములు తమ భూమి హద్దుల్ని వేరుచేసుకుంటే, అంటే పంచుకొని వేరైతే భాగస్వామ్య షుఫ్'అహ్ హక్కు ఉండదు. అదేవిధంగా బావిలో, ఖర్జూరపు పురుష వృక్షాలలో షుఫ్'అహ్ లేదు. (మాలిక్)

=====

## ١٣- بَابُ الْمُسَاقَاةِ وَالْمُزَارِعَةِ

## 13. ఖౌలు, "ముసాఖాత్"

ము'జారిఅత్ అంటే ఒక వ్యక్తికి భూమి ఇవ్వటం, ఆ వ్యక్తి అందులో పంటలు పండించటం వచ్చే లాభాన్ని ఇద్దరూ నిర్ధారితమైన విధంగా తమ తమ వంతు పొందటం. ఉదా: మీ వద్ద 5 ఎకరాల భూమి ఉంది. మీరు 'జైద్‌కి ఇచ్చి వ్యవసాయం చేయమన్నారు. దాని పంటలో సగం మీది, సగం మాది అన్నారు. 'జైద్ దానికి సమ్మతించి వ్యవసాయం ప్రారంభించాడు. ఆ వచ్చిన పంటలో సగం సగం ఇద్దరూ పొందండి. దీన్నే *ము'ఖాబరహ్* అని కూడా అంటారు. కొందరు *ము'ఖాబరత్* మరియు *ము'జారఅత్* లో కొంత భేదం ఉందని అన్నారు. *ము'జారఅత్* లో శ్రమ ఒక వైపు నుండి, విత్తనాలు భూమి మరొకవైపు నుండి. *ము'ఖాబరత్‌లో* భూమి ఒక వైపునుండి, విత్తనాలు శ్రమ మరోవైపు నుండి. ఈ విధమైన *ము'జారఅత్* మరియు *ము'ఖారబత్* ధర్మసమ్మతమే. ప్రవక్త (స) మరియు ఆయన అనుచరులు ము'జారఅత్ చేసారు. భూమిని అద్దెకు ఇవ్వడం కూడా ధర్మబద్ధమే.

అసలు ముసా'ఖాత్ ము'జారఅత్ యొక్క ఒక రకం. కేవలం వ్యత్యాసం ఏమిటంటే ముజారఅత్ భూమి విషయంలో జరుగుతుంది. కాని ముసాఖాత్ చెట్లలో జరుగు తుంది. మీరు మీ తోటను చెట్లను ఇతరులకు అప్పగించి నీవు వాటిని సంరక్షించి పండించుకోమని, దానివల్ల పండిన పండ్లు సగం మీవి సగం మావి అని అంటే వారు ఒప్పుకొని పని ప్రారంభించారు.

---

111) వివరణ-2972: మదీనహ్‌కు సమీపంలో ఖైబర్ అనే పట్టణం ఉంది. ఇక్కడ యూదులు ఉండేవారు. ఖైబర్ జయించబడింది. అక్కడి తోటలపై, భూములపై ప్రవక్త (స)కు ఆధిపత్యం లభించింది. అప్పుడు ప్రవక్త (స) వారితో మీరిక్కడి నుండి వెళ్ళిపోండని ఆదేశించారు. దానికి వారు మమ్మల్ని ఇక్కడే ఉండనియ్యండి, వ్యవసాయం, వృక్షసంరక్షణ గురించి మాకు బాగా తెలుసు అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) సరే అయితే మీరు వ్యవసాయంచేయండి దాని సగభాగం మీది, సగభాగం మాది అని ఒప్పందం కుదుర్చుకున్నారు. దీన్నే ముజారఅత్ మరియు ముసాఖాత్ అంటారు. ఈ 'హదీసు' ద్వారా ఈ రెండూ ధర్మసమ్మతమే అని తెలిసింది.